# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి



మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్

యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదు

రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు:

రైతులకు నాణ్యమైన సేవలందించాలి

6




గురువారం 18 జూన్ 2026 పేజీలు : 8




6

# గైర్హాజర్ టీచర్లపై చర్యలుంటాయా?

- ప్రభుత్వ బడుల్లో నిండుకోని హాజరు శాతం
- ప్రేయర్ కు పలువురు ఉపాధ్యాయులు డుమ్మా
- ప్రైవేటు బాట పట్టిన అడ్మిషన్లు



# భక్తిశ్రద్ధలతో మహాపూర్ణాహుతి





మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మహాపూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లవారుజామున అభిషేకం, అలంకరణ నిర్వహించారు.గత నాలుగురోజులుగా ఆలయంలో వేదపండి తులు యజ్ఞం నిర్వ హించగా, గురువారం అష్టకాల విద్యామనోహర్ శర్మ మహాపూర్ణాహుతి నిర్వహించారు.సాయంత్రం ముప్పవరపు సింహాచల శాస్త్రీ హరికథ ఆకట్టుకుంది. కార్యక్రమంలో గురుస్వామి హరిదాస్, ఆలయ సేవకులు వైద్య రాజు, వేదపండితులు వైద్య శ్రీనివాస్, వైద్య మణికంఠ, ఆలయపూజారి అశోక్, ఆలయ బాధ్యులు వీర్ కుమార్, లక్ష్మీపతి, చక్రపాణి, రాజన్, ఉప్పల శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పార్థివనాథ్, జగదీశ్, రమేష్ పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో విద్యుత్ అధికారి

పని చేయాలంటే ముడుపులే..!

కరెంట్ పోల్ పునర్నిర్మాణానికి డబ్బులు డిమాండ్

ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు

25 వేలు లంచం తీసుకుంటూ పట్టు బడ్డ ఏఈ రామక్రిష్ణ రెడ్డి

అధికారులు లంచం అడుగుతే ఫిర్యాదు చేయాలన్న మెదక్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్





# నీట్ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి**

**నీట్-యూజీ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 18:** జూన్ 21న జిల్లాలో నిర్వహించనున్న నీట్ --2026 పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత, వాతావరణంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై గురువారం జూమ్ సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు తదితరులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 9 పరీక్షా కేంద్రాల్లో 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నందున అత్యంత అప్రమత్తంగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయ స్థాయి పరీక్ష కావడంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతం చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, ఫర్నిచర్, లైటింగ్, సీసీ కెమెరాల పనితీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఏర్పాటు చేసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్--144 అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులను సూచించారు. ప్రతి పరీక్ష గదిలో వాల్ క్లాక్ ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన మేరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం నీట్ పరీక్షను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి సమగ్ర భద్రతా ప్రణాళిక సిద్ధం చేశామని, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన మార్గదర్శకాలను పూర్తిగా చదివి, హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అమలులో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తదితర వస్తువులను తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా నోడల్ అధికారి (ఎన్‌టిఏ) భారతి దేవి, జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వైద్య ఆరోగ్య, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, పోస్టల్, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు 2026

# రైతుల ముందుకు శాస్త్రవేత్తలు





**హత్నూరా 18జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలో ని మంగాపూర్ గ్రామంలో గురువారం నాడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మొత్తం 50 మంది రైతులు హాజరయ్యారు.వీరిలో 45 మంది పురుషులు,5 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి.రేవతి (వ్యవసాయ కళాశాల,అగ్రానమీ విభాగం) మరియు టీచింగ్ అసోసియేట్ డా.కె.రాకేష్ (వ్యవసాయ కళాశాల,వ్యవసాయ విస్తరణ విభాగం) రైతులతో నేరుగా ముచ్చటించి పంటలపై విలువైన సూచనలు అందించారు.రైతులు ఈ కార్యక్రమంపై సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయం మరియు ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ముఖ్యంగా పంటల సాగుకు సంబంధించిన సమయానుకూల సమాచారం అందించాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమాన్ని మరింత మెరుగుపరచడానికి రైతులు కొన్ని సూచనలు చేశారు.పంటల పెరుగుదల కాలంలో శాస్త్రవేత్తలు తరచూ గ్రామాలను సందర్శించాలని కోరారు.పంట సంరక్షణపై సరైన సమయంలో అవగాహన కల్పించాలని సూచించారు.పీజేటీఏయూ అభివృద్ధి చేసిన వివిధ వరి వంగడాలు, వాటి లక్షణాలను పాంప్లెట్ల రూపంలో తెలియజేయాలని కోరారు.రైతులు విశ్వవిద్యాలయం నుండి కొన్ని ముఖ్యమైన ఆశలు కూడా వ్యక్తం చేశారు.వరి విత్తనాల పంపిణీ,పచ్చి ఎరువుల విత్తనాలను పెద్ద మొత్తంలో అందించాలని కోరారు.పంటల కాలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రౌండ్‌నట్ పంటకు మైక్రో ఇరిగేషన్ సిస్టమ్‌పై సబ్సిడీలు,అడవి పందుల నుండి రక్షణ కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు

## ఎమ్మెల్సీ అంజిరెడ్డికి అందోల్ బీజేపీ నేతల శుభాకాంక్షలు



**అందోల్, జూన్ 18, (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్సీ అంజిరెడ్డి జన్మదినం సందర్భంగా అంజిరెడ్డి నివాసంలో గురువారం అందోల్ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, అందోల్ మండల మాజీ జెడ్పీటీసీ భూమయ్య కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. అంజిరెడ్డి నాయ కత్వంలో పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, జూన్18(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలోని వార్డు నెం.03 పస్తాపూర్ లో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి వార్డు కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి తో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు దోహదపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ ఢ న్యాల్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నథానెయల్, న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ గౌడ్ మరియు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రకృతిని రక్షిద్దాం.. భావితరాలకు ప్రాణ వాయువును అందిద్దాం

### హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్, పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి






**జహీరాబాద్, జూన్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని జహీరాబాద్ మండల ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం జహీరాబాద్ మండలం లోని హుగ్గెల్లీ గ్రామంలో వన మహోత్సవం – 2026 కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీఓ అశోక్, అలాగే గ్రామస్తులతో కలిసి అధికారులు, ప్రజాప్రతి నిధులు గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం అత్యంత ఆవశ్యకం అని పేర్కొన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని, సహజ సిద్ధమైన ప్రాణవాయువును అందించేందుకే ఈ వన మహోత్సవం ద్వారా విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యా లను చేరుకోవాలంటే కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. అలాగే నాటిన ప్రతి మొక్కనూ కంటికి రెప్పలా సంరక్షించుకో వాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి
- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం
- సిఐటియూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 2రోజులు రిలే దీక్షలు
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్







**జహీరాబాద్, జూన్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి కనీస వేతనం 26వేల వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ చేయాలని ఈ నెల 18,19 రెండు రోజుల రిలే దీక్షలు పురస్కరించుకొని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 వేతనం ఇవ్వాలని కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని లేని ఎడల్ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి సిద్దంగా ఉన్నామని ఈ సందర్భం గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్(సిఐటీయు) నాయకులు యశోదమ్మ, చంటి, మోహన్, విఠల్, సందీప్ తదితరులు ఉన్నారు.

## హోంగార్డుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు కృషి చేయాలి

- హోంగార్డులను కూడా పోలీసులుగా గుర్తించాలి
- దొడ్ల వెంకట్ తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు.



**సంగారెడ్డి (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట మాట్లాడుతూ.. రాష్ట్రంలో హోంగార్డులపై ఉన్నతాధికారులకు చిన్న చూపు సరైంది కాదు. ప్రతి సంవత్సరం హోంగార్డులను దూర ప్రాంతాలకు బదిలు చేయడం వారికి రావాల్సిన అనేక అలవెన్సులు ఇవ్వకపోవడం కనీసం వారిని పోలీసులుగా గుర్తించకపోవడం చాలా బాధాకరం. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకోస్తున్న హోంగార్డులపై ఉన్నత అధికారులు ఎందుకింత చిన్న చూపు చూస్తున్నారనీ, మానవతా దృక్పథంతో వారికి రావలసిన అలవెన్స్ లు మరియు కారుణ్య నియామకాలు ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు రావాల్సి ఉన్నా... వారిపై దయ లేకుండా ప్రవర్తించడం సరైంది కాదు. ఉన్నతాధికారులు పెద్ద మనసుతో ఆలోచన చేసి ప్రతి సంవత్సరం వారిని సుదూర ప్రాంతాలకు బదిలీ చేయకుండా వారికి ఇచ్చే జీతాలను దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించాలని, హోంగార్డులకు కూడా ప్రమోషన్స్ ఇవ్వాలని కానిస్టేబుల్ ఇచ్చే గౌరవ మర్యాదలు వారికి వర్తించే విధంగా రాష్ట్ర డిజిపి ఆలోచన చేయాలని ఆయన అన్నారు.

## జాతీయ రహదారిపైరోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.

**మృతుడు మహారాష్ట్రకు చెందిన లక గా గుర్తింపు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ రవి గౌడ్**



**కల్హేర్. 18.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని జాతీయ రహదారి 161పై జరిగిన నిజాంపేట్: బాచేపల్లి జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటుచేసుకున్న దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు సంఘటన సంభవించింద ఎస్సై రవి గౌడ్ తెలిపారు . ప్రమాదం ఘటనకల్హే ర్ మండల పరిధిలో కాకుండా నిజాంపేట్ మండలంలోని సంయుక్త కల్హే ర్ –బాచేపల్లి 161 రహదారి పై వద్ద జరిగింది.. మృతుడు వివరాలు: లక (మహారాష్ట్ర) గ్రామానికి చెందిన అభిజిత్ శంబోజీ లోకండే (వయసు 21) హైదరాబాద్లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇంట్లో నిర్వహించనున్న పండుగ కార్యక్రమానికి (స్వగ్రామంలో జరిగే అందుబాటులో) హాజరుకావడానికి ఇద్దరు చక్ర వాహనం పై హైదరాబాద్ నుంచి బయలుదేరిన సూచన ఉంది. ప్రమాదం వివరాలు: బుధవారం రాత్రి సుమారు 1:30 గంటల సమయంలో నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి నాఘరహదారిపై అభిజిత్ రాకున్నప్పుడు తన బైక్ అదుపు తప్పి రోడ్డుపై ఉన్న డివైడర్ను బలంగా ఢీకొట్టి గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీస్ చర్యలు: సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం తీసుకొని పోస్టుమార్టం కోసం నారాయణ ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి శంబోజి గణపతిరావు లోకండే ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. శోక సంకేతం: ప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన అభిజిత్ కుటుంబానికి తెలంగాణా సమాజం సంతాపం ప్రకటించింది. మరింత సమాచారం లభ్యమైతే, ఆస్తులు, బంధువుల వివరాలు మరియు అంత్యక్రియల గురించి పోలీసు దర్యాప్తు పూర్తి అయిన తర్వాత మృతుని బంధువులకు శవం అందించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు

# ఏసీబీ వలలో విద్యుత్ అధికారి

**-పని చేయాలంటే ముడుపులే..!**
**కరెంట్ పోల్ పునర్నిర్మాణానికి దబ్బులు డిమాండ్..**
**ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు**
**25 వేలు లంచం తీసుకుంటూ పట్టు బడ్డ ఏఈ రామక్రిష్ణ రెడ్డి**
**అధికారులు లంచం అడుగుతే ఫిర్యాదు చేయాలన్న మెదక్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్**

**జిన్నారం(ప్రజాజ్యోతి) :** ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యతలో ఉన్న ఓ ప్రభుత్వ అధికారి, విధి నిర్వహణను పక్కనపెట్టి లంచం కోసం చేయిచాచగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కుకున్నాడు. సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా పనిచేస్తున్న రామకృష్ణారెడ్డి రూ. 25 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది.


ఐడీఏ బొల్లారానికి చెందిన మహమ్మద్ ఇఫ్రాజ్ ప్రమాదవశాత్తు తన డీసీఎం వాహనంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు దాంతో స్తంభం పూర్తిగా ధ్వంసం అయింది ఆ స్థలంలో నూతన స్తంభం(కరెంట్ పోల్) పునర్నిర్మాణానికి సంబంధించి ఏర్పాటు కు విద్యుత్ అధికారులను సంప్రదించాడు. సంబంధిత పనిని చేపట్టేందుకు ఏఈ రామకృష్ణారెడ్డి మొదటగా 50వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేశాడు, అంత ఇచ్చుకోలేనని బాధితుడు చెప్పడంతో కానీసం 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు, పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా పని ముందుకు సాగకపోవడంతో బాధితుడు మెదక్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

ఫిర్యాదుపై స్పందించిన ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ గోప్యంగా విచారణ నిర్వహించి ఆరోపణల్లో నిజానిజాలను నిర్ధారించుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రణాళికతో ఉచ్చుపన్ని గురువారం బాధితుడి



నుంచి రూ. 25 వేల నగదును స్వీకరిస్తున్న సమయంలో రామకృష్ణారెడ్డిని పట్టుకున్నారు. ఈ ట్రాప్ ఆపరేషన్‌ను ఏసీబీ మెదక్ రేంజ్ డీఎస్పీ సుదర్శన్ పర్యవేక్షించారు. అనంతరం లంచం నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు రసాయన పరీక్షలు నిర్వహించగా సానుకూల ఫలితాలు వచ్చినట్లు డి.ఎస్.పి సుదర్శన్ తెలిపారు, అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. కార్యాలయం, ఇతర సంబంధిత ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించి కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఆరోపణలు తరచూ వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన



మరోసారి అధికార యంత్రాంగంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ పనుల కోసం లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండకూడదని, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**"లంచం అడిగితే ఫిర్యాదు చేయండి"**

ప్రభుత్వ సేవల కోసం ఎవరైనా అధికారులు లేదా ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని మెదక్ రేంజ్ డిఎస్పి సుదర్శన్ తెలిపారు, ప్రజల సహకారంతోనే అవినీతిని అరికట్టగలమని వారు పేర్కొంటున్నారు.

## పెన్నార్ కార్మికుల భవిష్యత్తు కోసం 'చుక్క' గుర్తుకు ఓటు వేయండి

**జూన్ 20న పెన్నార్ పరిశ్రమలో యూనియన్ ఎన్నికలు**
**కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం : కాట శ్రీనివాస్ గౌడ్**
**మెరుగైన వేతన ఒప్పందం సాధించడమే లక్ష్యం : "కాట"**

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** పటాన్ చెరు డివిజన్ బండ్లగూడ గ్రామంలోని పెన్నార్ పరిశ్రమలో ఈ నెల 20వ తేదీన జరగనున్న యూనియన్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్నార్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం మరియు సంక్షేమం కోసం ×చీఖజ -- జ×ుఖ కూటమి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, వారికి అనుకూలంగా మెరుగైన వేతన ఒప్పందం కుదిరేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ ఎన్నికల్లో ×చీఖజ ఙ జ×ుఖ కూటమి అభ్యర్థులకు కార్మికులు మద్దతు తెలపాలని, తమ అమూల్యమైన ఓటును "చుక్క" గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, కార్మిక సంక్షేమం కోసం పోరాడే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని కాట శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఎకో పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్, జూన్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గం పట్టణ పరిధిలోని ఏర్పాటు చేసిన త్రివేణి వనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ సురేష్ శేఖర్, టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటుగా ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు పాల్గొనడం జరిగింది. శిలాఫలకాన్ని ఆవిష్కరించి పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హరితవనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి, పార్కులో సఫారీ వాహనంలో తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. సైక్లింగ్ జోన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ముందుండాలి మొక్కలు నాటాలి మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత, పచ్చని పరిసరాలే లక్ష్యం అని, పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ ఎకో పార్క్ ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ , యువ నాయకులు మిథున్ రాజ్, సర్పంచ్ లు మచ్చేందర్, మోహన్, మాజి సర్పంచ్ జగదీష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, పద్మజ, కౌన్సిలర్ లు సుజిత విశ్వేశ్వర్, స్వప్న ప్రవీణ్, విజయ రాజు, గౌస్ గౌరీ, జాకీర్, దీపక్ అప్పి, పాండు, పట్టణ నాయకులు సత్యం ముదిరాజ్, శివప్ప, కళ్ళెం రవి,.ముర్తుజా, పురుషోత్తం రెడ్డి, నసీర్, ఫయజ్, శివ కుమార్, జాఫర్,అక్బర్,అఫ్సర్, రవి చౌహాన్, షేమ్శుద్దీన్, మహమ్మద్ అలీ, ఇంద్ర రెడ్డి, శ్యామా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లలో పరిశుభ్రత తప్పనిసరి

-ఖేడ్ మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 18:** పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి సూచించారు. గురువారం ఆమె పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాలల నిర్వహణ, వ్యర్థాల పారవేత విధానాలను పరిశీలించారు. పరిశుభ్రత లోపాలు ఉన్న కొన్ని హోటళ్ల యజమానులకు జరిమానాలు విధించడంతో పాటు నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించేందుకు హోటల్ యజమానులు పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ, పట్టణ పరిశుభ్రత మెరుగుదల కోసం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఆహార వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించాలని, వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి హోటల్ యజమాని బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు దుర్మార్గమైన చర్య

ప్రతిపక్షాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి.

లాఠీలు, తూటాలు, అరెస్టులకు భయపడేది కాదు బీఆర్ఎస్ పార్టీ.

పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు.

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18:** మెదక్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెల్లవారుజామున 5 గంటల నుంచే ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విమర్శించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కారణం చెప్పకుండా ఉదయం నుంచే పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అనంతరం సీఎం నివాసం ముట్టడి చేసే అవకాశముందని భావించి ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసులు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు, లాఠీచార్జీలు, కేసులు, తూటాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. లాఠీలు, తూటాలు, అరెస్టులకు తమ పార్టీ నాయకులు భయపడరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకో వాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులపై దృష్టి సారించడం సరికాదని




విమర్శించారు. అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేయలేరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించా రు. అరెస్టయిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీద. కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, ఇందాద్ సాయి తదితరులు ఉన్నారు.

## జహీరాబాద్ త్రివేణివనం- ఎకో పార్కును వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

# పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**జహీరాబాద్ ప్రజా జ్యోతి జూన్ 18 :-** జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న త్రివేణివనం- ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైద్రాబాద్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చని వాతావరణం నెలకొల్పాలనే లక్ష్యంతో వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 11 ఎకో పార్కులను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించడం సంతోషకరమన్నారు. జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దు కుంటోందని, భారీ పరిశ్రమలు రావడంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే 208 ఎకరాల విస్తీర్ణంలో త్రివేణివనం అటవీ ఎకో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో ఉన్న అన్ని సౌకర్యాలు త్రివేణివనంలో కల్పించినట్లు చెప్పారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్లు, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించే అలవాటు చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కనే ఉన్న త్రివేణివనం- ఫారెస్ట్ ఎకో పార్కు ఎంతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేయ బడిందన్నారు. పార్కులో



సైక్లింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించి పార్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్‌రావు మాట్లాడుతూ త్రివేణివనం జహీరాబాద్ ప్రజలకు గొప్ప వరమని అన్నారు. మనిషి జీవితంలో చెట్లతో విడదీయరాని అనుబంధం ఉందని, చెట్లు ఉంటేనే మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని కోరారు. అనంతరం అతిథులు అటవీ శాఖ రూపొందించిన వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిమ్మట సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం జెండా ఊపి సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్మన్ యూనిస్, ఉజ్వల్ రెడ్డి,





మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజర్ టీచర్లపై చర్యలుంటాయా?

కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 18: వేసవి సెలవులు ముగించుకుని జూన్ 15 న పాఠశాలలు ప్రారంభమైన ప్పటికీ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో విద్యార్థిలు హాజరవడం లేదు. మండల పరిధిలో రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి చౌరస్తా, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలోని పాఠశాలలను సందర్శించి చూడగా, పాఠశాలలు ప్రారంభమై మూడు రోజులు గడుస్తున్న ఇంకా విద్యార్థులు పూర్తి స్థాయిలో బడులకు హాజరవటం లేదు. పలువురు ఉపాధ్యాయులు సైతం దుమ్మా కొట్టారు. రాంపూర్ పాఠశాలలో ఒకే టీచర్ ప్రేయర్ కు హాజరవ్వగా, కిష్టాపూర్ లో 8 మందికి గాను నలుగురు హాజరయ్యారు. ఇక్కడ ఇద్దరు లీవ్ లో ఉండగా ఒకరు డిప్యూటేషన్ పై వెళ్లినట్లు తెలిసింది. అప్పాజీపల్లి లో ఇద్దరు టీచర్లు ప్రేయర్ కు గైర్హాజరయ్యారు. ఇదిలా ఉండగా ఒక్కో పాఠశాల నుండి పదుల సంఖ్యలో విద్యార్థులు టీసీలు తీసుకుని ప్రైవేట్ పాఠశాలలు, గురుకుల, కస్తూర్బా గాంధీ, నవోదయ పాఠశాలలకు వెళ్లిపోయినట్లు తెలుస్తుంది. ఓవైపు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాలు చేపట్టి



ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత తెలియచేస్తే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఆ ప్రయత్నాలు సత్ఫలితాలను ఇవ్వకపోగా, విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టినట్లు తోస్తుంది. జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక కురువ చూపించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక కార్యక్రమాలతో పాఠశాలలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్వత్ర కోరుతున్నారు.

# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి

**మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్**

**యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదు**

**రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: రైతులకు నాణ్యమైన సేవలందించాలి**

**నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**పారదర్శక సేవలతో రైతుల విశ్వాసం పొందాలి : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18: రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చున్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు సమన్వయం పాటిస్తూ



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలె సూచించారు. ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు సంబంధించిన లైసెన్సు లను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు.రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.

## 47 రోజుల క్రితం గాయపడ్డ వ్యక్తి ఎలుక రాజు శ్రీనివాస్ మృతదేహం బుధవారం గుర్తింపు

**ఎస్ ఐ. రవిగౌడ్ కల్హే ర్**

**నిజాం సాగర్ ప్రాజెక్ట్ లో కనిపించిన శవం**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పోలీస్ స్టేషన్లో అదృశ్యమైన కేసు నమోదైనటువంటి బాధితుడి ఎలుకరాజు శ్రీనివాస్ (43).:నారాయణపూర్, యాదాద్రి భువనగిరి జిల్లా. డ్రిల్లింగ్ మెషిన్ డ్రైవర్ (చిన్న కొడవల్, కామా రెడ్డి జిల్లా). సంఘటన: ఏప్రిల్ 19న సంగారెడ్డి జిల్లా బాచేపల్లి వద్ద డ్రిల్లింగ్ కోసం వచ్చి ఆ రోజు స్వగ్రామానికి వెళుతానన్నారు. అప్పటి నుంచి అనంతరం కనిపించలేదు. మే 1న కుటుంబ సభ్యులు కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామ శివారులోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రాంతంలో వాగు వంతెన కింద మృతదేహం గుర్తించబడి, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బంధువుల సమక్షంలో అతను శ్రీనివాస్ అని గుర్తించారు. భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేయబడింది. డాక్టర్ అవినాష్ (నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి) సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించినట్లు, ఎస్సై ఏ. రవిగౌడ్ దర్యాప్తు జరుపుతున్నట్లు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు






అల్లాదుర్గం జూన్ 18 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. మండల పరిధిలోని ముస్లాపూర్ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో "ప్రజా పాలన ప్రగతి నివేదిక" కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ, శంకరంపేట (ఎ) రేంజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి హిమచందన మాట్లాడుతూ అడవులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శ్రేష్ఠ, చందన, సాత్విక్, నందిని, తదితరులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ గారు, ఎఫ్ ఎస్ ఓ లు శ్రీనివాస్ ,అజార్ బేగ్, రమేష్ , ఎఫ్ బి ఓ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి, జూన్ 18:** కౌడిపల్లి మండల కేంద్రంలో బురుజ్జుకాడి సుశీల మల్లేష్ ఇందిరమ్మ ఇంటిని గురువారం , జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అనంతరం గృహ యజమాని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ వార్డు సభ్యులు మక్బూల్ రాగులభూమయ్య రమేష్ గౌడ్ పోల నవీన్ కుమార్ గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుల నిరంతర శ్రమ

## ప్రైవేట్ స్కూళ్లకు సవాల్ విసురుతున్న తూప్రాన్ ప్రభుత్వ పాఠశాల





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 18:** తూప్రాన్ ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, వారికి అర్థమయ్యే విధంగా బోధన అందించడంతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి అదనపు శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, తరగతి గదుల్లో సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉంటూ పూర్తిస్థాయిలో బోధనపై దృష్టి సారిస్తున్నారు. ప్రతిరోజూ ఇంటి పనులు ఇవ్వడం, వాటిని మరుసటి రోజు ప్రతి విద్యార్థి నోట్‌బుక్‌ను పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై బాధ్యత పెంపొందిస్తున్నారు. అలాగే ఆటలు, పాటలు, యోగా, ధ్యానం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెంచుతున్నారు. పాఠశాలకు విద్యార్థులు భయంతో కాకుండా ఆనందంగా, ఆప్యాయతతో రావడం ఈ పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. తూప్రాన్ పట్టణంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ ఉండటంతో తల్లిదండ్రులు విశ్వాసంతో తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పిస్తున్నారని తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, పట్టుదల, విద్యార్థుల పట్ల ఉన్న నిబద్ధతే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, దుర్గా, శ్రీవాణి, వనిత, రజిత, పద్మ, నుస్రత్, అరుణ, తిరుమల, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామం

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం**

**రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**




**రాజన్న సిరిసిల్ల :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...”నేను సైతం” కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో జిల్లాలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సాంకేతికతతో నేరాలను అరికట్టి నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రగ్స్ నిర్మూల నే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి.జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు చేపడుతూ, యువతను మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దేం దుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయా లు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలిప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిచాలని ప్రజలకు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమా లు నిర్వహిచమన్నారు. కోరుట్లపేట గ్రామంలో ఒక రోడ్డు ప్రమాదం జరగకపోవడం కోరుట్లపేట గ్రామ ప్రజల అవగా హనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, పరిమితి కి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని ,రాంగ్ రూట్‌లో ప్రయాణించ వద్దన్నారు. ఈ నియమాలను పాటించ డం ద్వారా ప్రమాదాల ను గణనీయంగా తగ్గించవచ్చని తెలి పారు. డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్,ఎస్.ఐ రాహుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.